

నల్లగొండలోని బీట్ మార్కెట్‌లో బీఆర్‌టీయూ హమాలీ సంఘం ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నాయకులు



పీఏపల్లి : కోదండాపురం ప్లాంట్ వద్ద బీఆర్‌ఎస్‌కేవీ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



మిర్యాలగూడలో మేడే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ పట్టణంలో బీఆర్‌ఎస్‌కేవీ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

## కార్మికుల ఐక్యతే దేశ సంపద

### మేడే వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కంచర్ల

రామగిరి, మే 1: కార్మికుల ఐక్యతే దేశ సంపద అని అటువంటి కార్మికుల అభివృద్ధి కోసం మాజీ సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మే డేను పురస్కరించుకుని నల్లగొండలోని బీట్ మార్కెట్ లో బీఆర్‌టీయూ హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్మిక జెండాను, గడియారం సెంటర్‌లో ఆటో యూనియణ్ ఏర్పాటు చేసిన జెండాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల అభివృద్ధే తమ ధ్యేయమన్నారు. అందుకోసం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి, కొండూరు సత్యనారాయణ, కనగల్ అధ్యక్షుడు ఐతగోని యాదయ్య, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, బొజ్జ వెంకన్న, కడారి కృష్ణయ్య, నల్లగొండ ఆటో యూనియన్ అధ్యక్షుడు యాదయ్య, బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు ఆర్.ఆచారి, టౌన్ అధ్యక్షుడు ఎన్నమళ్ల వెంకన్న, హమాలీ సంఘం నాయకులు మల్లయ్య, సైదులు, శంకర్, ఆటో యూనియన్ నాయకులు ఈదుల్ల వెంకన్న, చోటబాబా, మతిన్, నకిరేకంటి రవి, కేశవులు పాల్గొన్నారు.

### విద్యార్థులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

రామగిరి, మే 1: విద్యార్థులకు పాఠశాల విద్యశాఖ ఆధ్వర్యంలో వేసవిలో నిర్వహించే శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. నల్లగొండలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని ఆమె విద్యార్థులతో చెస్‌ఆడి ప్రారంభించారు. విద్యతోపాటు కో కరిక్యూలమ్ యాక్టివిటీలో కూడా విద్యార్థులు రాణించాలన్నారు. డీఈఓ భిక్షపతి, బాల కేంద్రం పర్యవేక్షులు బాలు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పారదర్శకంగా చేపట్టాలి

● పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన



చిట్యాలలో అధికారులతో మాట్లాడుతున్న సృజన

నార్కట్‌పల్లి/చిట్యాల, మే 1: ఉపాధిహామీ పనులను పారదర్శకంగా చేపట్టాలని, పని ప్రదేశంలో కూలీలకు వసతులు కల్పించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల పంచాయతీ పరిధిలోని బృహత్ పల్లె ప్రకృతి వనం, నార్కట్‌పల్లిలోని కంపోస్ట్ షెడ్డు, ఎం.యడవల్లిలో నిర్మించిన పాంపాండ్‌ను, చిట్యాల మండలంలోని పెద్దకాపర్తిలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులను, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన పనులను ఆమె కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి పరిశీలించారు. అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడారు. ప్రస్తుతం వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నర్సరీలను పరిశీలించి ప్రజలు తమ ఇండ్లల్లో నాటుకునేలా ఉండే మొక్కలను పెంచాలన్నారు. ఆమె వెంట జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ రాజ్‌కుమార్, డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, అదనపు పీడీ నవీన్, ఎంపీడీఓ ఉమేశ్, ఎంపీఓ సుధాకర్, ఏపీఓ యాదయ్య, పంచాయతీ కార్యదర్శులు, చిట్యాలలో ఎంపీడీఓ ఎస్పీ జయలక్ష్మి, డీఎల్‌పీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ సత్యనారాయణ ఉన్నారు.

## బుద్ధవనం వద్ద పటిష్టమైన బందోబస్తు

● ఐజీ సత్యనారాయణ



బందోబస్తును పరిశీలిస్తున్న ఐజీ సత్యనారాయణ

నందికొండ, మే 1 : విశ్వసుందరి పోటీల్లో పాల్గొనే ప్రపంచ సుందరీమణులు ఈ నెల 12న బుద్ధవనం సందర్శించనున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు బుద్ధవనం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఐజీ సత్యనారాయణ తెలిపారు. బుద్ధవనం, విజయవిహార్‌లో చేపడుతున్న భద్రతా చర్యలను గురువారం ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 31 వరకు హైదరాబాద్‌లో నిర్వహించే మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే ప్రపంచ సుందరీమణులకు పటిష్టమైన భద్రత కల్పించనున్నట్లు చెప్పారు. ఏవరైనా భద్రతను భగ్నం చేసేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పోటీలలో పాల్గొనే 30 దేశాల సుందరీమణులు మే 12న బుద్ధవనాన్ని సందర్శించనున్నట్లు తెలిపారు. ఆ సమయంలో అనుమతులు ఉన్నవారిని మాత్రమే బుద్ధవనం లోనికి అనుమతిస్తామని స్పష్టం చేశారు. ఆ సమయంలో ఎవరైన నిరసనలు, ఆందోళనలు చేపడితే వారిపై కూడా కఠిన చర్యలు తప్పవన్నారు. బుద్ధవనం భద్రతను ఎస్పీ శరతచంద్రపవార్, దేవరకొండ ఏఎస్పీ మౌనిక, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖరరాజు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్ఐలు, రెవెన్యూ, మున్సిపల్, బుద్ధవనం సిబ్బంది ఉన్నారు.

## స్నేహితుడికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం



అనిల్‌ను పరామర్శిస్తున్న పూర్వ విద్యార్థులు

చిట్యాల, మే 1 : మండలంలోని బోయగుబ్బ గ్రామానికి చెందిన చీకూరి అనిల్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న అతడి చిన్ననాటి మిత్రులు(2002–03 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు) గురువారం గ్రామానికి వెళ్లి అనిల్‌కుమార్‌ను పరామర్శించారు. రూ. 85,500 ఆర్థిక సాయం అందించారు.

## పాలమూరు వాసికి కెమిస్ట్రీలో పీహెచ్‌డీ



శ్రీధర్‌కు పీహెచ్‌డీ పట్టా అందిస్తున్న వీసీ అల్తాఫ్ హుస్సేన్

రామగిరి, మే 1: మహబూబ్‌నగర్ జిల్లా పాలమూరుకు చెందిన వి.శ్రీధర్‌కు నల్లగొండలోని ఎంజీయూలో కెమిస్ట్రీ విభాగం నుంచి పీహెచ్‌డీ పట్టా లభించింది. ఎంజీయూలో కెమిస్ట్రీ విభాగం అసిస్టెంట్‌ప్రొఫెసర్ డాక్టర్ వై. ప్రశాంతి పర్యవేక్షణలో శ్రీధర్ 'కిటాలసిస్ అండ్ బయోలాజికల్ అప్లికేషన్స్ ఆఫ్ మెటల్ ఆక్సైడ్ నానో పార్టికల్స్' అంశంపై పరిశోధన చేసి వర్సిటీకి సమర్పించడంతో పీహెచ్‌డీ పట్టా అందించారు. గురువారం శ్రీధర్‌ను వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తన చాంబర్‌లో అభినందించారు. కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగం బీఓఎస్ దోమల రమేశ్, హెడ్ రూప, డీన్ వసంత, అధ్యాపకులు జ్యోతి, శంకరాచారి, కళ్యాణి పాల్గొన్నారు.

## ముందస్తు టాక్స్ పేమెంట్‌పై రిబేటు గడువు పొడిగింపు

నకిరేకల్, మే 1 : ప్రాపర్టీ ట్యాక్స్ ముందస్తుగా చెల్లించిన వారికి అందిస్తున్న 5 శాతం రిబేట్ పథకాన్ని ఈ నెల 7 వరకు పొడిగించినట్లు మున్సిపల్ కమిషనర్ డి.బాలయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రిబేట్ గడువును పొడిగించామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం

రామగిరి, మే 1 : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కార్మికుల హక్కుల సాధనకు పోరాడాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. మిర్యాలగూడలో సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు.



రామగిరి : సీపీఐ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



మాల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి పాండురంగారావు



హాలియా : అనుముల మండలం యాచారంలో మేడే కార్యక్రమంలో పాల్గొన్న హమాలీలు, కార్మికులు



చండూరు : చండూరులో జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్‌కేవీ పట్టణ అధ్యక్షుడు చొప్పరి దశరథ



మునుగోడు : ఏఐటీయూసీ జెండా ఆవిష్కరిస్తున్న రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యుడు రామచంద్రం



కట్టంగూర్‌లో సీఐటీయూ జెండా ఆవిష్కరిస్తున్న వివిధ రంగాల కార్మికులు, నాయకులు



నార్కట్‌పల్లి : మండల కేంద్రంలో మేడే ఉత్సవాల్లో పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



చిట్యాల : పట్టణంలో జరిగిన మేడే వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

### హక్కుల సాధనకు కార్మికులు ఉద్యమించాలి

● మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, మే 1: హక్కుల సాధనకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. గురువారం మేడే సందర్భంగా వివిధ కార్మిక సంఘాల నాయకులతో కలిసి పట్టణంలోని రెడ్డికాలనీలోగల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. హనుమాన్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనం వద్ద, మినీ డీసీఎం డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద బీఆర్‌ఎస్‌కేవీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 16నెలల కాలంలోనే కార్మికుల హక్కులను కాలరాసే విధంగా పాలన సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, ఎండీ.మగ్దూంపాషా, ఇలియాస్‌ఖాన్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, పీసీకే.ప్రసాద్, దుండిగాల అంజయ్య, అయిల వెంకన్న, శ్రీనివాస్‌రావు, హాతీరాంనాయక్, మట్టపల్లి సైదయ్య పాల్గొన్నారు.

### కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం

● మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి, మే1 : కార్మికుల హక్కులు, సమస్యల సాధన కోసం బీఆర్‌ఎస్ పోరాడుతుందని మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మండలంలోని కోదండాపురం మెట్రో వాటర్ ప్లాంట్ వద్ద మేడే సందర్భంగా బీఆర్‌ఎస్‌కేవీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆటో కార్మికులకు రూ.12 వేలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి, నాయకులు కృష్ణయ్య, అర్వపల్లి నర్సింహా, సుధాకర్‌గౌడ్, యర్ర యాదగిరి, రాయినబోయిన శ్రీను, గోలి గిరి పాల్గొన్నారు.



శాలిగౌరారంలో బీఆర్‌ఎస్ కేవీ జెండాను ఆవిష్కరిస్తున్న సంఘం మండలాధ్యక్షుడు రమేశ్



హాలియాలో బీఆర్‌ఎస్ పార్టీ కార్మిక జెండాను ఆవిష్కరిస్తున్న వివిధ రంగాల కార్మికులు, నాయకులు



గుర్రంపోడ్‌లో బీఆర్‌ఎస్ కేవీ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతి రావు, నాయకులు



త్రిపురారం : పెద్దదేవులపల్లి డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్‌కేవీ నాయకుడు వెంకటేశ్వర్లు

### విద్యుదాఘాతంతో బర్రెలు మృతి

శాలిగౌరారం, మే 1 : మండలంలోని ఊట్కూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం విద్యుదాఘాతంతో రెండు బర్రెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన కొనపాకల యాదయ్య తన బర్లను మేత కోసం గ్రామశివారులోని పొలాల్లో వదిలాడు. బుధవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురియగా విద్యుత్ తీగలు తెగి బర్రెలపై పడడంతో విద్యుదాఘాతంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన బర్రెల విలువ సుమారు రెండు లక్షలు ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

### వడదెబ్బతో ఉపాధి హామీ కూలీ మృతి

హాలియా, మే 1: అనుముల మండలం మదారిగూడెం గ్రామానికి చెందిన కుందారపు యాదగిరి గురువారం వడదెబ్బతో మృతి చెందాడు. యాదగిరి నిడమనూరు మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ప్రస్తుతం పాఠశాలకు వేసవి సెలవు కావడంతో గ్రామంలో ఉంటూ పది రోజులుగా ఉపాధి హామీ పనికి వెళ్తున్నాడు. గురువారం యాదగిరి ఉపాధి హామీ కార్మికులను సమావేశ పర్చి మేడే ఉత్సవాలను నిర్వహించాడు. ఉపాధి పని ముగించుకొని ఇంటికి వెళ్లిన తరువాత వాంతులు చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందాడు. మృతుడిని భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. శుక్రవారం కుమారుడి బర్త్‌డే ఉండటంతో కొత్తబట్టలు తెచ్చుకోమని గురువారం ఉదయమే యాదగిరి తన కుమారుడి డబ్బులు ఇచ్చాడు. కుమారుడి పుట్టినరోజుకు ఒక రోజు ముందే యాదగిరి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. యాదగిరి మృతికి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి, మాజీ ఎంపీపీ ఆవుల సుమతీ పురుశోత్తం, మాజీ సర్పంచ్ కుందారపు సైదులు, పీఏసీఎస్ చైర్మన్ రిక్కల మధుసూదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పోశం శ్రీనివాస్‌గౌడ్, ఆవుల సైదులు, వెంకటయ్య సంతాపం వ్యక్తం చేశారు.

### మద్యం సేవించి వాహనాలు నడిపేతే కఠిన చర్యలు

కొండమల్లేపల్లి, మే 1 : మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దేవరకొండ ఏఎస్పీ మౌనిక పేర్కొన్నారు. గురువారం రాత్రి స్థానిక చౌరస్తాలో ఏఎస్పీ మౌనిక ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి సర్కిల్ పోలీసులతో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన, సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 20 మందిపై కేసులు నమోదు చేసినట్లు కొండమల్లేపల్లి ఇన్‌చార్జి సీఐ రాజు తెలిపారు. ఎస్ఐ రామ్మూర్తి, నరసింహులు, రాము, నాగరాజు, బాలజీ పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజం కోసం కృషి చేయాలి

● ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, మే1 : క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో స్థానిక పీహెచ్‌సీ సిబ్బందితో కలిసి క్షయవ్యాధి నిర్మూలనపై అవగాహనకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు క్షయ నిర్మూలనపై నిర్వహించే అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందులు ప్రభుత్వం ఉచితంగానే అందిస్తున్నందున, వ్యాధి లక్షణాలు ఉన్న వారు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ నర్మద, మెడికల్ సిబ్బంది మంగ్లీ బాయి, అజయ్, సైదులు, ధనమ్మ పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

● డీసీఎంఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి



కేతేపల్లి : శిబిరాన్ని ప్రారంభిస్తున్న వెంకట్‌రెడ్డి

కేతేపల్లి, మే 1 : గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు తర్ఫీదు ఇవ్వడం కోసం ఏర్పాటు చేస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి కోరారు. మండలంలోని కొప్పోలు జడ్పీహెచ్‌ఎస్‌లో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామస్థాయి క్రీడాకారులు క్రీడల్లో రాణించి రాష్ట్ర స్థాయికి ఎదుగాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం. పి.రమేశ్, ఎస్ఐ. శివతేజ, మాజీ ఎంపీపీ పి.శేఖర్ పాల్గొన్నారు.

### ఉరుమడ్లలో హాకీ శిబిరం

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో హాకీ శిక్షణ శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. జూన్ 6 వరకు శిబిరం కొనసాగుతుందని కోచ్ గంగాపురం రాము తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, పల్లపు బుద్ధుడు, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు, పట్ల జనార్దన్, పీఈటీలు ఎలుగు చంద్రశేఖర్, సుంకరి ఝాన్సీ, సాగర్ల లింగస్వామి పాల్గొన్నారు.

### చెర్వుఅన్నారంలో హ్యాండ్ బాల్

కట్టంగూర్ : మండలంలోని చెర్వుఅన్నారం జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హ్యాండ్‌బాల్ శిక్షణ శిబిరాన్ని గురువారం హెచ్‌ఎం కందాళ రమా ప్రారంభించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

● యోగా గురువు మాదగోని శంకరయ్య



యోగాపై శిక్షణ ఇస్తున్న గురువు శంకరయ్య

రామగిరి, మే 1: మానసిక ప్రశాంతతతోపాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించాలంటే ప్రతి ఒక్కరూ నిత్య యోగా సాధన చేయాలని ప్రముఖ యోగా గురువు మాదగోని శంకరయ్య అన్నారు. నల్లగొండ చర్లపల్లిలోని డీవీఎం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఎంఈడీ విద్యార్థులకు గురువారం 'యోగా అండ్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్' అంశంపై ఆయన అవగాహన కల్పించారు. నిత్యం సులభంగా చేసే ఆసనాలను విద్యార్థులచే ప్రాక్టీస్ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. గంగాధర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి రామకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.కన్నయ్య, అధ్యాపకులు బోళ్ల నారాయణరెడ్డి, ఆర్.సత్యనారాయణ, సూపరింటెండెంట్ చొల్లేటి శ్రీధరాచారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ కుటుంబానికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ



సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ

నిడమనూరు, మే1 : మండలంలోని రాజన్నగూడెం గ్రామానికి చెందిన రిటైర్డు ఈఈ యదుళ్ల సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి గురువారం రాజన్నగూడెం గ్రామానికి వెళ్లి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వెనిగండ్ల పీఏసీఎస్ చైర్మన్ కేవీ రామారావు, శివమారెయ్య ఉన్నారు.

## అంతరాలు లేని సమాజం విద్యతోనే సాధ్యం

● ప్రజాకవి గోరటి వెంకన్న



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గోరటి వెంకన్న, ప్రొఫెసర్ ఖాసీం

మిర్యాలగూడటౌన్, మే1: సమాజంలో నెలకొన్న కుల,మత,పేద, ధనిక వంటి అంతరాలు లేని సమాజం నెకొనాలంటే విద్యతోనే సాధ్యమని, అందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రజాకవి గోరేటి వెంకన్న అన్నారు. గురువారం పట్టణంలోని మినీ రవీంద్రభారతిలో నిర్వహించిన ఉపాధ్యాయుడు కస్తూరి ప్రభాకర్ ఉద్యోగవిరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభాకర్ ఉపాధ్యాయుడిగా తన కర్తవ్యాన్ని నిర్వహిస్తూనే సమయం దొరికినప్పుడల్లా సమాజాన్ని చైతన్య చేసే రచనలు చేశారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా తన గొంతుకను వినిపించాడని కొనియాడారు. ప్రభుత్వ బడుల స్థితిగతులు మారాలంటే ప్రజాప్రతినిధుల పిల్లలను ఆపాఠశాలల్లో చదివించే విధంగా జీఓ తీసుకురావాలన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన కార్యక్రమంలో ప్రభాకరచలనం, మట్టికాళ్ల ముట్టడి, మధనం వంటి పుస్తకాలను ఆవిష్కరించారు. ప్రొఫెసర్ ఖాసీం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీడీ రవికుమార్, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్, వేనేపల్లి పాండురంగారావు, డాక్టర్ రాజు, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, మాలమహానాడు నాయకులు తాళ్లపల్లి రవి, బాలస్వామి, ఉపాధ్యాయులు, టీఎన్‌జీఓ, యూటీఎఫ్, పీఆర్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

## 'పది'లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం




ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఐఎంఎస్ పాఠశాల డైరెక్టర్ జానకిరాంరెడ్డి, ఉపాధ్యాయులు

రామగిరి, మే 1 : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన నల్లగొండ చైతన్యపురి కాలనీలోని ఐఎంఎస్ సంస్కృతి హైస్కూల్ విద్యార్థులను గురువారం పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఏ. జానకిరాంరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన బి. జశ్వంత్ 535, జి. బాలచైతన్య 534, ఆర్. కార్తీక్ 534,బి. శశాంక్ 530, పి.రవిత్రేణి 524, బి. హర్షవర్ధన్ 520, ఐ.ప్రవర్ధిని517, ఎస్.వర్ష515, జె.నందిని 509 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను జానకిరాంరెడ్డితో పాటు డైరెక్టర్లు లక్ష్మారెడ్డి, రమణారెడ్డి, జానకిరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### హమాలీ యూనియన్ నూతన కమిటీ

భువనగిరి కలెక్టరేట్, మే 1 : మండలంలోని వీరవెల్లి గ్రామంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను పురస్కరించుకుని హమాలీ యూనియన్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సిలువేరు చిన్నయ్య, ఉపాధ్యక్షుడిగా రేవు పరమేశ్, కార్యదర్శిగా సిరికొండ దాసుతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.